14-01-2021 ఉదయము : మురళి ఓంశాంతి "బాప్‌దాదా" మధువనము

" మధురమైన పిల్లలూ - తండ్రి మీకు చదివించే చదువును బుద్ధిలో ఉంచుకొని దానిని అందరితో చదివించాలి. ప్రతి ఒక్కరికి తండ్రి, సృష్టి చక్రముల పరిచయమునివ్వాలి "

ప్రశ్న :- ఆత్మ సత్యయుగంలో, కలియుగంలో రెండిటిలోనూ పాత్రనభియిస్తుంది. ఆ రెండిటిలో తేడా ఏమిటి ?

జవాబు :- ఆత్మ సత్యయుగంలో పాత్రను అభియినయించేటప్పుడు పాప కర్మలేవీ జరగవు. రావణుడు లేని కారణంగా అక్కడ ప్రతి కర్మ అకర్మగా ఉంటుంది. కలియుగంలో పాత్రను అభియించేటప్పుడు ప్రతి కర్మ వికర్మ లేక పాప కర్మగా అవుతుంది. ఎందుకంటే ఈ కలియుగంలో వికారాలున్నాయి. ఇప్పుడు మీరు సంగమ యుగంలో ఉన్నారు. మీకు పూర్తి జ్ఞానమంతా ఉంది.

ఓంశాంతి. ఇప్పుడు మనము బాబా ఎదుట కూర్చొని ఉన్నామని పిల్లలైన మీకు తెలుసు. అలాగే పిల్లలు తన ఎదుట కూర్చొని ఉన్నారని బాబాకు కూడా తెలుసు. తండ్రి మనకు శిక్షణనిస్తున్నారని, దీనిని మనము ఇతరులకివ్వాలని కూడా మీకు తెలుసు. మొట్ట మొదటగా తండ్రి పరిచయాన్నే తెలియజేయాలి. ఎందుకంటే అందరూ తండ్రిని, తండ్రి ఇచ్చిన శిక్షణలను మర్చిపోయారు. తండ్రి ఇప్పుడు చదివిస్తున్న చదువు మళ్ళీ 5 వేల సంవత్సరాల తర్వాతనే లభిస్తుంది. ఈ జ్ఞానము ఇంకెవ్వరికీ లేదు. ముఖ్యమైనది తండ్రి పరిచయము. ఆ తర్వాత మనందరము పరస్పరము సోదరులమనేది కూడా అర్థము చేయించాలి. ప్రపంచంలో ఉన్న ఆత్మలందరూ పరస్పరంలో సోదరులే. అందరూ తమకు లభించిన పాత్రను తమ తమ శరీరాల ద్వారా అభినయిస్తున్నారు. స్వర్గము అని పిలువబడే, ఆ కొత్త ప్రపంచములోకి తీసుకెళ్ళేందుకు ఇప్పుడు తండ్రి వచ్చారు. కాని సోదరులైన మనమందరమూ పతితులుగా ఉన్నాము, ఒక్కరు కూడా పావనంగా లేరు . పతితులందరినీ పావనంగా చేయువారు ఒక్క తండ్రి మాత్రమే. ఇది పతిత వికారి భ్రష్టాచారి రావణ ప్రపంచము. రావణుడు అనగా 5 వికారాలు స్త్రీలోనివి, 5 వికారాలు పురుషులోనివి. బాబా చాలా సహజంగా(సింపుల్‌గా) అర్థం చేయిస్తారు. మీరు కూడా అలా అర్థం చేయించాలి. కనుక మొట్టమొదట మన ఆత్మలందరికీ వారు తండ్రి అని అర్థము చేయించండి. మనందరము సోదరులము. "ఇది సరియేనా?" అని ప్రశ్నించండి. మనందరమూ సోదరులము, మనందరికి తండ్రి ఒక్కరే అని వ్రాయమని చెప్పండి. వారు మన ఆత్మలందరికీ ' సుప్రీమ్ సోల్ '(పరమాత్మ) వారిని 'ఫాదర్' అని అంటారు. దీనిని పక్కా పక్కాగా బుద్ధిలో కూర్చోబెట్టినట్లయితే సర్వవ్యాపి అనే జ్ఞానము మొదలైన విషయాలన్నీ సమాప్తమౌతాయి. మొదటే 'అల్ఫ్'(తండ్రి)ను గురించి చదువుకోవాలి.

ఇంతకుముందు తండ్రిని 'సర్వవ్యాపి' అని భావించేవారమని, కాని వారు సర్వవ్యాపి కాదని అర్థము చేసుకున్నామని మంచిరీతిగా వారిని వ్రాయమనండి. మనందరము సోదరులము. ఆత్మలందరూ వారిని 'గాడ్‌ఫాదర్' పరమపిత అని అంటారు. మొదట ఈ నిశ్చయాన్ని కూర్చోబెట్టాలి. మనము ఆత్మలమే గానీ, పరమాత్మ కాదని మనలో పరమాత్మ వ్యాపకమై లేరని, మనందరిలోనూ ఆత్మ వ్యాపకమై ఉందని, ఆత్మయే శరీరం ఆధారంతో పాత్రను అభినయిస్తుందని పక్కా చేయించండి. మంచిది. తర్వాత ఈ సృష్టి చక్ర ఆదిమ ధ్యాంతాల జ్ఞానము కూడా వినిపించండి. ఈ సృష్టిచక్ర కాలము కూడా ఇతరులెవ్వరికీ తెలియదు.ఈ సృష్టి చక్ర గడువు ఎంతో తండ్రియే టీచరు రూపంలో కూర్చొని అర్థం చేయిస్తున్నారు. లక్షల సంవత్సరాల మాటే లేదు. ఈ చక్రము అనాది, ఖచ్చితంగా (అక్కురేట్‌గా) రచింపబడింది. దీనిని బాగా అర్థము చేసుకోవలసి ఉంటుంది. సత్య-త్రేతా యుగాలు గడిచిపోయాయి, ఇది నోట్ చేసుకోండి. వాటిని 'స్వర్గము, సెమీ స్వర్గము' అని అంటారు. అక్కడ దేవీదేవతల రాజ్యము నడుస్తుంది. సత్యయుగంలో 16 కళలు, త్రేతా యుగంలో 14 కళలు ఉంటాయి. తర్వాత కళలు మెల్లమెల్లగా తగ్గుతూ ఉంటాయి.

ప్రపంచమైతే తప్పకుండా పురాతనమవుతుంది కదా. సత్యయుగ ప్రభావము చాలా ఎక్కువగా ఉంటుంది. దాని పేరే స్వర్గము. ' హెవెన్. ' క్రొత్త ప్రపంచము.... దానినే మహిమ చేయాలి. కొత్త ప్రపంచంలో ఒకే ఒక ఆదిసనాతన దేవీదేవతా ధర్మము ఉంటుంది. మొదట తండ్రి పరిచయము తర్వాత చక్ర పరిచయము ఇవ్వబడ్తుంది.



నిశ్చయం చేయించేందుకు మీ వద్ద చిత్రాలు కూడా ఉన్నాయి. ఈ సృష్టిచక్రము తిరుగుతూ ఉంటుంది. సత్యయుగంలో లక్ష్మీనారాయణుల రాజ్యము, త్రేతా యుగంలో సీతా-రాముల రాజ్యము ఉంటుంది. అక్కడకు అర్థకల్పము అవుతుంది. రెండు యుగాలు గతిస్తాయి, తర్వాత మళ్లీ ద్వాపర-కలియుగాలు వస్తాయి. ద్వాపరయుగంలో రావణ

రాజ్యము ప్రారంభమైనప్పుడు దేవతలు వామమార్గములోకి వెళ్ళిపోతారు. అప్పుడు వికారాలతో కూడిన సంప్రదాయాలు ఏర్పడ్తాయి. సత్య-త్రేతా యుగాలలో అందరూ నిర్వికారులుగా ఉంటారు. ఆది సనాతన దేవీ దేవతా ధర్మము ఒక్కటే ఉంటుంది. చిత్రాలు కూడా చూపించాలి, మౌఖికంగా కూడా అర్థం చేయించాలి. తండ్రి స్వయంగా ఇలా అంటారు - నేను పతితులను పావనంగా చేసేందుకు వస్తాను మరి నాకు శరీరము తప్పకుండా అవసరము కదా! లేకుంటే నేను ఎలా మాట్లాడాలి? నేను చైతన్యుడను, సత్యమును, అమరుడను. ఆత్మ సతో, రజో, తమోలలోకి వస్తుంది. ఆత్మయే పతితంగా, ఆత్మయే పావనంగా అవుతుంది. అందుకే పతితాత్మ, పావనాత్మ అని అంటారు. సంస్కారాలన్నీ ఆత్మలోనే ఉంటాయి. గతములోని కర్మల, వికర్మల సంస్కారాన్ని ఆత్మ తన వెంట తీసుకొస్తుంది. సత్యయుగంలో వికర్మలు జరగవు, కర్మలు చేస్తారు. పాత్రను అభినయిస్తారు. అయితే ఆ కర్మ అకర్మగా ఉంటుంది. ఈ పదాలు గీతలో కూడా ఉన్నాయి. వాటిని మీరిప్పుడు ప్రాక్టికల్‌గా అర్థము చేసుకుంటున్నారు. పురాతన ప్రపంచాన్ని పరివర్తన చేసి కొత్త ప్రపంచాన్ని తయారు చేసేందుకు బాబా వచ్చారని మీకు తెలుసు. ఎక్కడైతే చేసిన కర్మలు అకర్మలుగా అవుతాయో దానిని సత్యయుగమని అంటారు. అలాగే ఎక్కడైతే చేసిన కర్మలన్నీ వికర్మలుగా అవుతాయో దానిని కలియుగమని అంటారు. మీరిప్పుడు సంగమ యుగములో ఉన్నారు. ఇప్పుడు బాబా ఇరువైపుల ఉన్న విషయాలను అర్థం చేయిస్తారు. సత్య, త్రేతా యుగాలు పవిత్ర ప్రపంచము. అక్కడ ఏ పాపమూ జరగదు. ఎప్పుడు రావణ రాజ్యము ప్రారంభమౌతుందో అప్పుడే పాపాలు జరుగుతాయి. అక్కడ వికారాల పేరే ఉండదు. రామరాజ్యము, రావణరాజ్య చిత్రాలు ఎదురుగా ఉన్నాయి. తండ్రి ఇది చదువు(విద్య) అని అర్థము చేయిస్తున్నారు. ఇది బాబాకు తప్ప మరెవ్వరికీ తెలియదు. ఈ చదువు మీ బుద్ధిలో ఉండాలి. తండ్రి కూడా స్మృతిలోకి వస్తారు. చక్రము కూడా బుద్ధి లోకి వచ్చేస్తుంది. క్షణంలో అంతా గుర్తుకు వచ్చేస్తుంది. వర్ణించేందుకు సమయం పడ్తుంది. దీనిలో మూడు శాఖలున్నాయి. వృక్షము ఇలా ఉంటుందని, బీజము, వృక్షము క్షణంలో స్మృతిలోకి వచ్చేస్తుంది. ఈ బీజము ఫలానా వృక్షముదని, దీని నుండి ఇటువంటి ఫలాలు వెలువడ్తాయని స్మృతిలోకి వస్తుంది. ఈ అనంతమైన మనుష్య సృష్టి రూపి వృక్షము ఎలాంటిదో -దీని రహస్యము మీరు అర్థము చేయిస్తారు. అర్ధకల్పము రాజ వంశాలు ఎలా నడుస్తాయో తర్వాత రావణ రాజ్యము ప్రారంభమైనప్పుడు సత్యయుగ, త్రేతా యుగవాసులే ద్వాపరయుగ వాసులుగా అవుతారని పిల్లలకు విషయమంతా అర్థం చేయించబడింది. వృక్షము వృద్ధి చెందుతూ ఉంటుంది. అర్ధకల్పము తర్వాత రావణ రాజ్యము వస్తుంది. వికారులుగా అయిపోతారు. తండ్రి ద్వారా లభించిన వారసత్వము అర్ధకల్పము కొనసాగింది. జ్ఞానము వినిపించి వారసత్వమునిచ్చారు. ఆ ప్రాలబ్ధాన్ని

అనుభవించారు అనగా సత్య-త్రేతా యుగాలలోసుఖాన్ని పొందారు. దానినిసుఖధామము, సత్యయుగము అని అంటారు. అక్కడ దు:ఖమే ఉండదు. ఎంత సింపుల్‌గా అర్థం చేయిస్తారు! ఒకరికి అర్థం చేయించినా లేక అనేకమందికి అర్థం చేయించినా వారు అర్థము చేసుకుంటున్నారా? లేక ఊరికే "ఊ-ఊ(అవును-అవును)" అని అంటున్నారా? అని మీరు గమనించాలి. నోట్ చేసుకుంటూ వెళ్ళమని, ఏదైనా సందేహము వస్తే అడగమని చెప్పండి. ఇప్పటివరకూ ఎవ్వరికీ తెలియని విషయాలను మీకుతెలియజేస్తాము. మీకు ఈ విషయాలేవీ తెలియవు కనుక మీరేం అడుగుతారు? అని చెప్పండి.




బాబా ఈ బేహద్ వృక్ష రహస్యాన్ని అర్థం చేయిస్తారు. ఈ జ్ఞానాన్ని మీరిప్పుడే తెలుసుకున్నారు. మీరు 84 జన్మల చక్రములో ఎలా వస్తారో తండ్రి అర్థము చేయించారు. దీనిని బాగా నోట్ చేసుకొని తర్వాత దీని పై ఆలోచించాలి. టీచరు హోంవర్కు ఇస్తే ఇంటికి వెళ్ళి రివైజ్ చేసుకొని వస్తారు కదా, అలా మీరు కూడా జ్ఞానము అర్థం చేయించి తర్వాత ఏమవుతుందో చూడండి. అడుగుతూ ఉండండి. ఒక్కొక్క విషయాన్ని బాగా అర్థము చేయిస్తూ ఉండండి. తండ్రి, టీచర్ల కర్తవ్యాలను అర్థం చేయించిన తర్వాత గురువు

కర్తవ్యాన్ని తెలిపించండి. వచ్చి పతితులైన మమ్ములను పావనంగా చేయమనే కదా వారిని పిలిచారు. ఆత్మ పావనమైతే శరీరము కూడా పావనమైనదే లభిస్తుంది. ఎలాంటి బంగారమో అలాంటి ఆభరణము తయారౌతుంది. 24 క్యారెట్ల బంగారాన్ని తీసుకొని, కల్తీ చేయకుండా ఉంటే ఆభరణము కూడా అలాగే సతోప్రధానంగా తయారౌతుంది. కల్తీ చేస్తే తమోప్రధానంగా తయారవుతుంది. మొట్టమొదట భారతదేశము 24 కారెట్ల పక్కా బంగారు పక్షిగా ఉండేది అనగా సతోప్రధాన నూతన ప్రపంచంగా ఉండేది. తర్వాత తమోప్రధానమైపోయింది. ఇది తండ్రే అర్థం చేయిస్తారు. ఇతర ఏ మనుష్య గురువులకు ఈ విషయం తెలియదు. వచ్చి పావనంగా చేయండని పిలుస్తారు. అది గురువుకర్తవ్యము. వానప్రస్థ అవస్థలో మనుష్యులు గురువులను ఆశ్రయిస్తారు. శబ్ధము నుండి అతీతమైన స్థానము నిరాకార ప్రపంచము. అక్కడ ఆత్మలు నివసిస్తాయి. ఇది స్థూల ప్రపంచము. ఇది రెండిటి మేళా. అక్కడ శరీరమే ఉండదు. అక్కడ ఏ కర్మా జరగదు. తండ్రిలో మొత్తం జ్ఞాన మంతా ఉంది. డ్రామా ప్రణాళిక అనుసారంగా వారిని జ్ఞానసాగరులని అంటారు. వారు చైతన్యము, సత్-చిత్-ఆనంద స్వరూపులైనందున వారిని జ్ఞానసాగరులని అంటారు. ఓ పతిత పావనా! జ్ఞానసాగరా! శివబాబా! అని పిలుస్తారు. వారి పేరు ఎల్లప్పుడూ శివుడే. మిగిలిన ఆత్మలంతా పాత్రను అభినయించేందుకు వస్తాయి. కనుక భిన్న-భిన్న పేర్లను ధారణ చేస్తాయి. బాబానేమో పిలుస్తారు కాని వారి గురించి కొద్దిగా కూడా తెలియదు. ఇతనిలో నేను ప్రవేశించి మిమ్ములను పావన ప్రపంచములోకి తీసుకెళ్తాను. అందుకే ఇతనిని భాగ్యశాలి రథమని అంటారు. మధురమైన పిల్లలారా, ఎవరైతే అనేక జన్మల అంతిమ జన్మలో ఉన్నారో, పూర్తి 84 జన్మలు తీసుకున్నారో వారి శరీరంలోవస్తానని తండ్రి అర్థం చేయిస్తున్నారు. భాగ్యశాలి రథములో రావలసి వస్తుంది. మొదటి నంబరులో శ్రీ కృష్ణుడు ఉంటాడు. అతను నూతన ప్రపంచానికి యజమాని(అధికారి). మళ్లీ అతనే క్రిందికి దిగుతాడు. బంగారు నుండి వెండి, రాగి, ఇనుప యుగములోకి వచ్చేస్తాడు. ఇప్పుడు మళ్లీ మీరు ఇనుము నుండి బంగారుగా అవుతున్నారు. తండ్రి చెప్తున్నారు - కేవలం తండ్రి అయిన నన్ను స్మృతి చేయండి. ఎవరిలో నేను ప్రవేశించానో, ఆ ఆత్మలో కొద్దిగా కూడా జ్ఞానముండేది కాదు. ఇతనిలో నేను ప్రవేశిస్తాను అందుకే ఇతనిని భాగ్యశాలి రథమని అంటారు. లేకుంటే వాస్తవానికి అందరికంటే శ్రేష్ఠులు ఈ లక్ష్మీనారాయణులు. కనుక వీరిలో ప్రవేశించాలి కదా. కాని వారిలో పరమాత్మప్రవేశించరు. అందువలన వారిని భాగ్యశాలి రథమని అనరు. రథములో వచ్చి పతితులను పావనంగా చేయాలి. ఇది తప్పకుండా కలియుగ తమోప్రధాన సమయంలో జరగాలి కదా! నేను అనేక జన్మల అంత్యములో వస్తానని స్వయంగా చెప్తున్నారు. గీతలో కూడా ఆక్యురేట్ పదాలున్నాయి. గీతనే 'సర్వశాస్త్రమయి శిరోమణి' అని అంటారు. ఈ సంగమ యుగంలో

నే తండ్రి వచ్చి బ్రాహ్మణ కులమును, దేవతా కులమును స్థాపిస్తారు. అనేక జన్మల అంత్యములో అనగా సంగమ యుగంలోనే తండ్రి వస్తారు. తండ్రి చెప్తున్నారు - " నేను బీజరూపుడను. కృష్ణుడు సత్యయుగ నివాసి. అతడిని మరే యుగములో (మరెక్కడా) ఎవ్వరూ చూడలేరు. పునర్జన్మ జరగగానే నామ, రూప, దేశ, కాలాలు అన్నీ మారిపోతాయి. రూపురేఖలు కూడా మారిపోతాయి. మొదట చిన్న బిడ్డగా, సుందరంగా ఉంటాడు. పెద్ద వాడైన తర్వాత ఆ ఆత్మ, ఆ శరీరాన్ని వదిలి మరో చిన్న శరీరాన్ని తీసుకుంటుంది. రచింప బడిన ఈ డ్రామా ఆటలో నిర్ణయింపబడి ఉంది. మరో శరీరము తీసుకుంటే దానిని కృష్ణుడని అనరు. ఆ శరీరానికి వేరే నామ-రూపాలుంటాయి. సమయం, రూపురేఖలు, తిథి-తారీఖులు అన్నీ పరివర్తనైపోతాయి. ప్రపంచ చరిత్ర-భూగోళాలు ఉన్నదున్నట్లుగా రిపీట్ అవుతాయని అంటారు. కావున ఈ డ్రామా రిపీట్ అవుతూ ఉంటుంది. సతో, రజో, తమోలో వచ్చే తీరాలి. సృష్టి నామము, యుగ నామము అన్నీ మారిపోతూ ఉంటాయి. ఇప్పుడిది సంగమ యుగము. నేను సంగమ యుగములోనే వస్తాను. నేను మీకు సత్యమైన పూర్తి ప్రపంచ చరిత్ర-భూగోళాన్ని తెలియజేస్తాను. ఆది నుండి అంత్యము వరకు ఎవ్వరికీ తెలియదు. సత్యయుగం ఆయువు ఎంతో తెలియని కారణంగా లక్షల సంవత్సరాలని చెప్పేస్తారు. ఇప్పుడు మీ బుద్ధిలో అన్ని విషయాలు ఉన్నాయి. తండ్రే తండ్రి, టీచరు, సద్గురువు కూడా అయినారని, మళ్లీ సతోప్రధానంగా చేసేందుకు చాలా మంచి యుక్తిని తెలియజేస్తున్నారని ఆంతరికంలో పక్కా చేసుకోవాలి. గీతలో కూడా "దేహ సహితంగా దేహ ధర్మాలన్నీ వదిలి స్వయాన్ని ఆత్మగా భావించండి" అని ఉంది. వాపస్ మన ఇంటికి తప్పకుండా వెళ్లాలి. భగవంతుని వద్దకు వెళ్లేందుకు భక్తిమార్గంలో ఎంతగా శ్రమిస్తారు. అది ముక్తిధామము, కర్మ రహితము. మనము నిరాకార ప్రపంచములోకి వెళ్లి కూర్చుంటాము. పాత్రధారి ఇంటికెళ్లారంటే పాత్ర నుండి ముక్తులైనట్లే కదా. మేము ముక్తి ని పొందుకోవాలని అందరూ కోరుకుంటారు. మోక్షమైతే ఎవ్వరికీ లభించదు. ఈ డ్రామా అనాది, అవినాశి. ఈ ' వచ్చే - పోయే ' పాత్ర మాకు ఇష్టము లేదని ఎవరైనా అన్నా ఇందులో ఎవ్వరూ ఏమీ చెయ్యలేరు. ఇది తయారైన అనాది డ్రామా. ఒక్కరు కూడా మోక్షమును పొందలేరు. అవన్నీ అనేక ప్రకారాల మనుష్య మతాలు. ఇది శ్రేష్ఠంగా తయారుచేసే 'శ్రీమతము'. మనుష్యులను శ్రేష్ఠులని అనరు. దేవతలను శ్రేష్ఠులని అంటారు. వారికి అందరూ నమస్కరిస్తారు. కనుక వారు శ్రేష్ఠులు కదా! కృష్ణుడుఒక దేవత. అతను 'వైకుంఠానికి రాకుమారుడు.' అతను ఇక్కడకు ఎలా వస్తాడు? అతను గీతను కూడా వినిపించలేదు. శివుని ముందుకు వెళ్లి మాకు ముక్తినివ్వండని వేడుకుంటారు.వారెప్పుడూ జీవన్ముక్తి - జీవన బంధములోనికి రానే రారు అందుకే వారిని ముక్తినివ్వమనిపిలుస్తారు. జీవన్ముక్తి కూడా వారే ఇస్తారు. మంచిది.

మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.

ధారణ కొరకు ముఖ్య సారము:

1. మనమంతా ఆత్మ రూపంలో సోదరులము. ఈ పాఠాన్ని పక్కా చేసుకొని, చేయించాలి. తమ సంస్కారాలను స్మృతి ద్వారా సంపూర్ణ పావనంగా చేసుకోవాలి.
2. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారుగా(సతోప్రధానంగా) అయ్యేందుకు కర్మ, అకర్మ, వికర్మల గుహ్య గతిని బుద్ధిలో ఉంచుకొని ఇప్పుడెటువంటి వికర్మ చేయరాదు.

వరదానము :- " సమయానికి ప్రతి గుణము లేక శక్తిని ఉపయోగించే అనుభవీమూర్త్ భవ "

బ్రాహ్మణ జీవితం యొక్క విశేషత - అనుభవం. ఒకవేళ ఒక్క గుణం లేకశక్తి యొక్క అనుభూతి లేకున్నా ఎప్పుడో ఒకప్పుడు విఘ్నానికి వశమవుతారు. ఇప్పుడు అనుభూతి చేసే కోర్సు ప్రారంభం చేయండి. ప్రతి గుణము లేక శక్తి రూపి ఖజానాలను ఉపయోగించండి. ఏ సమయంలో ఏ గుణము అవసరమో ఆ సమయంలో ఆ స్వరూపంగా అయిపోండి. జ్ఞాన రీతితో బుద్ధి అనే లాకర్‌లో ఖజానాలను ఉంచకండి, ఉపయోగించండి. అప్పుడు విజయులుగా అవ్వగలరు అంతేకాక 'వాహ్ రే మై(వాహ్ నేను)' అనే పాట సదా పాడుతూ ఉంటారు.

స్లోగన్ :- " నాజూకు సంకల్పాలను సమాప్తం చేసి శక్తిశాలి సంకల్పాలను రచించే వారే డబల్‌లైట్‌గా ఉంటారు. "

-: ఓంశాంతి :-

**జనవరి నెలలో విశేష తపస్య కోసం పాయింట్లు**

**బ్రహ్మా బాబా యొక్క 18 అడుగులు**

## 14. పరోపకారి తో పాటుగా బాల బ్రహ్మచారి :

బ్రహ్మా బాబా సదా పరోపకారిగా ఉన్నారు, దాంతో పాటు ఈ మరజీవా జీవనంలో సదా ఆది నుండి అంతం వరకు బాల బ్రహ్మచారిగా అయి ఉన్నారు. బ్రహ్మచారి జీవనం అంటే బ్రహ్మ సమానంగా పవిత్ర జీవనం. దీనిని బ్రహ్మచారి ఆనండి లేక బ్రహ్మచారి అనండి , ఇందులో ఆది నుండి అంతం వరకు అఖండంగా అవ్వండి. ఎలాంటి విధమైన పవిత్రత అన్నా, స్వచ్ఛత ఖండితం కానిది, అప్పుడు పూజ్యనీయులుగా అవుతారు. దీనిసే ఫాలో ఫాదర్ అంటారు